# సమర్పణలోని శక్తి



ఆశిష్ రాయచూర్

ఉచిత పంపిణీ కోసం మాత్రమే

ఆల్ పీపుల్స్ చర్చ్ & వరల్డ్ & ట్రీచ్, బెంగళూరు, ఇండియా ముద్రించి పంపిణీ సింది.

మొదటి ఎడిషన్ ముద్రించబడింది: జనవరి 2004

సవరించిన డిజిటల్ ఎడిషన్: మే 2020

మొదటి తెలుగు ఎడిషన్-జనవరి 2021

Contact Information:
All Peoples Church & World Outreach,
# 319, 2nd Floor, 7th Main, HRBR Layout, 2nd Block,
Kalyan Nagar, Bangalore 560043 Karnataka, INDIA

Phone: +91-80-25452617
Email: bookrequest@apcwo.org
Website: **apcwo.org**

Unless otherwise indicated, all Scripture quotations are taken from the Holy Bible, New King James Version. Copyright © 1982 by Thomas Nelson, Inc., Used by permission. All rights reserved.

Biblical definitions, Hebrew and Greek words and their meanings are drawn from the following resources:

Thayer's Greek Definitions. Published in 1886, 1889; public domain.
Strong's Hebrew and Greek Dictionaries, Strong's Exhaustive Concordance by James Strong, S.T.D., LL.D. Published in 1890; public domain.
Vine's Complete Expository Dictionary of Old and New Testament Words, © 1984, 1996, Thomas Nelson, Inc., Nashville, TN.

ఆర్థిక భాగస్వామ్యం

మా ఈ ప్రచురణలను ఆల్ పీపుల్స్ చర్చ్ సభ్యుల, భాగస్వాముల, స్నేహితుల ఆర్థిక సహకారంతో ముద్రించి ఉచితంగా పంపిణీ చేయడం సాధ్యపడుతున్నది. ఈ ప్రచురణ ద్వారా మీరు మేలు పొందినట్లయితే ఆల్ పీపుల్స్ చర్చ్ ద్వారా ప్రచురితమౌతున్న ఈ పుస్తకాల ముద్రణ, పంపిణీ కోసం ఆర్థికంగా సహకరించి తోడ్పడవలసిందిగా మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాము. మీ విరాళాలు ఏ విధంగా ఇవ్వాలి అని తెలుసుకోడానికి apcwo.org/give వెబ్సైట్ చూడండి. లేక, ఈ పుస్తకం చివరిలో "ఆల్ పీపుల్స్ చర్చ్‌తో భాగస్వామ్యం" అనే పేజీ చూడండి. కృతజ్ఞతలు !

మెయిలింగ్ జాబితా

ఆల్ పీపుల్స్ చర్చి నుండి ఉచిత పుస్తకాలు విడుదలైనప్పుడు తెలియజేయడానికి, మీరు apcwo.org వద్ద మా మెయిలింగ్ జాబితాకు చందా పొందవచ్చు

# సమర్పణలోని శక్తి

# విషయసూచిక


పరిచయం ....................................................................................................................................1

1. సమర్పణ చేసుకున్నవాని లక్షణాలు ........................................................................................3

2. సమర్పణ చేసుకోవడంలోని విలువ ........................................................................................5

3. నీవు సమర్పణ చేసుకున్నావా? ...............................................................................................8

# పరిచయం

నేటి దినాల్లో సమర్పణ అనేది, లోకంలోను సంఘంలోను కూడా చాలా అరుదుగా కనిపిస్తున్న లక్షణం. మనలో చాలమంది మనకు సౌకర్యంగా ఉన్నది చేయాలని కోరుకుంటున్నాము. అందువల్ల సమర్పణతో పనిచేస్తున్నవారిని కనుగొనడం కష్టమైపోతూ ఉంది.

సమర్పణ చేసుకోవడం అంటే ఏమిటి? దాని అర్థం ఒక విషయంలో నమ్మకంగా, నిబద్ధతతో ఉండడం. మనకు బాధ్యతను గూర్చిన ధ్యాస ఉందని దాని భావం. ఒక విషయాన్ని గూర్చి ఎంచుకోవలసి వచ్చినపుడు, కావాలని, మార్పులేకుండా ఉండేటట్లు దాన్ని ఎంచుకోవడమే కాక, దానికి కట్టుబడి ఉండడం. సమర్పణ చేసుకోవడం అంటే ఒక దాని విషయంలో మనం శ్రద్ధగలిగి ఉన్నామని వ్యక్తపరుస్తున్నట్లు.

ఉదాహరణకు, మనం మాట్లాడే మాటలు చూద్దాం. “సమయాన్ని” గురించి మనం చేసే వాగ్దానాలను గురించి ఆలోచించండి. ఒకరిని మనం ఫలానా సమయానికి కలుస్తామని చెబుతాం. తర్వాత దాన్ని చాలా తేలికగా తీసుకుంటాం. అరగంట ఆలస్యంగా వచ్చి కూడా ఏ ఫర్వాలేదులే అనుకుంటాం. కాని ఇది మనం మన మాటల విషయంలో నిబద్ధత లేనివారమని చూపుతుంది. ఒకరిని నిర్దిష్ట సమయంలో మనం కలుస్తామని చెబితే, దాని విషయంలో ఖచ్చితంగా ఉండాలి. కొన్నిసార్లు, పాస్టర్లు, దేవుని సేవకులు కూడా సమయం పాలన విషయంలో పట్టనట్టుగా వ్యవహరిస్తారని చెప్పడానికి నేను సిగ్గుపడుతున్నాను. మీరు దేవుని సేవకులైతే, మీ మాటల విషయంలో నిబద్ధతను కనుపరచడానికి ఒక ముఖ్యమైన విషయం సమయాన్ని పాటించడం. మీరేదైనా అన్నపుడు, దాని ప్రకారం చేయడానికి కట్టుబడి ఉండడానికి ప్రయత్నించండి.

బైబిల్ మనకు సమర్పణను గూర్చి బోధిస్తుంది. “ఎవడును ఇద్దరు యజమానులకు దాసుడుగా నుండనేరడు అతడు ఒకని ద్వేషించి యొకని ప్రేమించును, లేదా యొకని పక్షముగానుండి యొకని తృణీకరించును. మీరు దేవునికిని సిరికిని దాసులుగా నుండనేరరు” అన్నాడు యేసు (మత్తయి 6:24). ఇది మనకు అలవడిన స్వభావం అని యేసు సూచిస్తున్నట్లుంది. ఒకదానికొకటి విరుద్ధంగా ఉన్న రెండు విషయాలను మనిషి నెరవేర్చలేడు. ఉదాహరణకు, మనం దేవునికి, లోకానికి సేవచేయలేము. ఒకదానికంటే మరొకదానికి మనం ఎక్కువగా సమర్పణ

చేసుకుంటాం. లోకానికి స్నేహితుడుగా ఉండి దేవునికి స్నేహితుడుగా ఉండడం సాధ్యం కాదు. “ఈ లోకస్నేహము దేవునితో వైరమని మీరెరుగరా? కాబట్టి యెవడు ఈ లోకముతో స్నేహము చేయగోరునో వాడు దేవునికి శత్రువగును” (యాకోబు 4:4). మనం లోకానికి స్నేహితులంగా ఉండాలి, లేకుంటే దేవునికి స్నేహితులుగా ఉండాలి. రెండింటికీ సమర్పణ చేసుకోవడం అనేది లేదు. మనం ఒకే యజమానికి మనలను సమర్పించుకోవాలి. యేసు మనలను ఆయనకు సమర్పించుకోమని పిలుపునిస్తున్నాడు. క్రీస్తు శరీరంలో ఒక బలమైన సమర్పణభావం కట్టబడాలి. ఈ పుస్తకం సమర్పణలోని శక్తిని నొక్కి చెబుతుంది. ఇది మీరు చేసేవాటన్నిటిలో సమర్పణ కలిగి వుండడానికి ప్రేరణనిస్తుంది.

# 1. సమర్పణ చేసుకున్నవాని లక్షణాలు

మనం ఒక విషయానికి పూర్తిగా సమర్పించుకున్నామని ఎలా చెప్పగలము?

## ఎలాంటి వెల చెల్లించడానికైనా సిద్ధంగా ఉండడం

ఒకడు దేవుని పిలుపుకు సమర్పణ చేసుకుంటే, ఆ పిలుపును నెరవేర్చడానికి ఎంత వెల చెల్లించ డానికైనా ఇష్టపడతాడు. కొందరు దేవుని సేవచేయాలనుకుంటారు, కాని దేవుడు కోరుకున్న చోటికి వెళ్ళడానికీ, కష్టపడి పనిచేయడానికీ ఇష్టపడరు. నీ జీవితానికై దేవుడు ఒక ప్రణాళిక, పిలుపు కలిగివున్నా, పరిస్థితులన్నీ వాటికవే తెరుచుకోవు. నీవు దేవునితో సహపనివాడవు, కాబట్టి పనివాడు పనిచేయాల్సి వుంటుంది! నీ జీవితంలో ఆయన ఉద్దేశాలను బయల్పరచడం కోసం దేవుడు కొన్ని త్యాగాలు చేయడానికి నిన్ను పిలవవచ్చు. నీవు దేవుని ఉద్దేశాలకోసం సమర్పించుకుంటే, ఆయన ఎలాంటి త్యాగం చేయమని కోరినా చేయడానికి నీవు సిద్ధంగా ఉంటావు.

"వారు గొర్రెపిల్ల రక్తమును బట్టియు, తామిచ్చిన సాక్ష్యమును బట్టియు వారిని జయించియున్నారు గాని మరణము వరకు తమ ప్రాణములను ప్రేమించినవారు కారు" అని కొందరు విశ్వాసులను గూర్చి బైబిల్ చెబుతుంది. వీరు ప్రభువైన యేసు క్రీస్తు కోసం ఎంతగా సమర్పణ చేసుకున్నారంటే, తమ ప్రాణాలను ఇచ్చేందుకు కూడా సిద్ధపడ్డారు. మనం ప్రభువైన యేసు క్రీస్తుకు సమర్పణ చేసుకుంటే, మన యజమాని కోసం ప్రాణం పెట్టాల్సివచ్చినా, అది గొప్ప వెల కాదనిపిస్తుంది.

## ఆటంకాలన్నీ అధిగమించడానికి సిద్ధపడడం

సమర్పణ చేసుకున్నవ్యక్తి, తన సమర్పణను నిలబెట్టుకోవడానికి ఎలాంటి ఆటంకాలనైనా జయించడానికి ఇష్టపడతాడు. అతడు సులువుగా విడిచిపెట్టడు, సులువైన మార్గంలో బయటపడడానికి చూడడు. ఇతడు తాను చేసిన సమర్పణను నిలబెట్టుకోవడానికి కృతనిశ్చయంతో ఉంటాడు. తన మార్గంలో వచ్చే ఆటంకాలను లెక్కచేయకుండా, ముందుకే సాగుతూ, తన సమర్పణ నుండి దూరం చేస్తున్న ప్రతీదాన్ని జయించడానికి చివరికంటా నిలుస్తాడు. అయితే నిజంగా సమర్పణ చేసుకోని వాడు, పరిస్థితులు అనుకూలంగా ఉంటేనే తాను వాగ్దానం చేసినదాన్ని నెరవేరుస్తాడు. పరిస్థితులు కొంచెం కష్టంగా మారితే, తాను వాగ్దానం చేసినదానిని చేయకుండా ఉండేందుకు కావల్సిన మార్పులు చేసుకుంటాడు.

## తాను చేసుకున్న సమర్పణపై దృష్టి నిలిపే సామర్థ్యం

ఒక వ్యక్తి సమర్పణ చేసుకుంటే, అతడు తన దృష్టి మరలిపోకుండా, ఏకదృష్టితో ఉంటాడు. అయితే దేనికీ స్థిరంగా సమర్పణ చేసుకోని వ్యక్తి, త్వరగా జారిపోయి, తనకు సౌకర్యంగా ఉన్నచోటికి వెళ్ళిపోతాడు.

**లూకా 9:57-62**

**57 వారు మార్గమున వెళ్లుచుండగా ఒకడు -నీవెక్కడికి వెళ్లినను నీ వెంట వచ్చెదనని ఆయనతో చెప్పెను.**

**58 అందుకు యేసు -నక్కలకు బొరియలును ఆకాశపక్షులకు నివాసములును కలవు గాని మనుష్య కుమారునికి తలవాల్చుకొనుట కైనను స్థలము లేదని అతనితో చెప్పెను.**

**5౹ ఆయన మరియొకనితో -నా వెంట రమ్మని చెప్పెను. అతడు నేను వెళ్లి మొదట నా తండ్రిని పాతిపెట్టి వచ్చుటకు సెలవిమ్మని మనవి చేసెను.**

**60 అందుకాయన -మృతులు తమ మృతులను పాతిపెట్టుకొననిమ్ము. నీవు వెళ్లి దేవుని రాజ్యమును ప్రకటించుమని వానితో చెప్పెను.**

**61 మరియొకడు -ప్రభువా, నీ వెంట వచ్చెదను గాని నా యింట నున్న వారియొద్ద సెలవు తీసికొని వచ్చుటకు మొదట నాకు సెలవిమ్మని అడుగగా**

**62 యేసు -నాగటిమీద చెయ్యిపెట్టి వెనుకతట్టు చూచువాడెవడును దేవుని రాజ్యమునకు పాత్రుడు కాడని వానితో చెప్పెను.**

ఇక్కడ యేసు మనకు చెప్పాలనుకుంటున్న విషయం ఏమిటంటే, మనం సమర్పణ చేసుకుని, “ప్రభువా, నేను నిన్ను వెంబడిస్తాను” అనే నిర్ణయం తీసుకుంటే, దానిగురించి ఇంక వేరే దారి లేదు. మనం యేసుకు చేసుకున్న సమర్పణ, ఆయనపై దృష్టిని నిలిపేటట్లు చేసి, లోకబంధాలన్నిటి నుండి విడిపోయేటట్లు చేస్తుంది. అయితే, మన కుటుంబాల గురించి, మన ప్రియులైన వారిని గురించి మరచిపొమ్మని యేసు చెప్పడంలేదు. ఇక్కడున్న అంశం ఏమిటంటే, తనను తాను సమర్పించుకున్న వ్యక్తి, ఏకదృష్టి కలిగి వుంటాడు. ముఖ్యమైన కుటుంబ బాధ్యతలను బట్టి కూడా అతడు తన దృష్టిని మళ్ళించడు. ప్రభువైన యేసు క్రీస్తును వెంబడించడానికైన పిలుపునుండి ఈ విషయాలేవీ అతని దృష్టి మళ్ళించలేవు

## 2. సమర్పణ చేసుకోవడంలోని విలువ

సమర్పణ చేసుకుంటే ఎలాంటి విలువ వస్తుంది? అందరూ తమకు సానుకూలమైనదాన్ని చేస్తున్నపుడు, నీవు నేను మాత్రం వారికి భిన్నంగా, సమర్ఫణ చేసున్నవారిలా ఎందుకుండాలి? అలా సమర్పణ చేసుకోవడంలోని లాభాలేమిటి?

### శక్తి, స్థిరత్వం, నిశ్చయత

సమర్పణ చేసుకున్నవారిగా ఉండడం అనేది మన జీవితాలలోనికి శక్తిని, స్థిరత్వాన్ని నిశ్చయతను తెస్తుంది. మనం ఒకవేళ క్లిష్టకాలంగుండా వెళ్ళాల్సిన పరిస్థితులలో అవి మనలను కదలకుండా చేస్తాయి.

**యాకోబు 1:8**
**గనుక ప్రభువు వలన తనకేమైనను దొరుకునని తలంచు కొనరాదు.**

విశ్వాసంతో ఎలా ప్రార్థించాలో మనకు బోధించిన తర్వాత, యాకోబు ఒక ద్విమనస్కుని గూర్చిన సాధారణమైన వ్యాఖ్యతో తన బోధను ముగిస్తాడు. ద్విమనస్కుడు అస్థిరుడు, అపనమ్మకస్తుడుగా ఉంటాడు. దానికి విరుద్ధమైనది కూడా నిజమే. ఏకదృష్టి గలవాడు తన మనస్సును "స్థిరపరచు కొన్నవాడు", అంటే సమర్పణ చేసుకున్నవాడు స్థిరంగాను, కదలనివాడుగాను ఉంటాడు.

### దీవెనలు

సమర్పణ చేసుకున్నవ్యక్తి, అలా చేసుకోని వ్యక్తికంటే చాలా ఎక్కువగా దీవెనలు పొంది, వాటిని ఆస్వాదిస్తాడు.

**సామెతలు 28:20**
**నమ్మకమైన వానికి దీవెనలు మెండుగా కలుగును. ధనవంతుడగుటకు ఆతురపడువాడు శిక్షనొందక పోడు.**

నమ్మకస్తుడైనవాడు సమర్పణ చేసుకున్నవాడు. తన హృదయపూర్వక సమర్పణ అతన్ని విశ్వాసపాత్రునిగా చేస్తుంది. పూర్ణహృదయంతో ఒక పని చేసేవాడు ఆస్వాదించినంతగా, అన్యమనస్కంగా చేసేవాడు పనిలో సంతోషించలేడు. హృదయ పూర్వకంగా చేసేవాడు పనిని చాలా బాగా చేస్తాడనేది స్పష్టం కాబట్టి గొప్ప బహుమానాలు పొందుతాడనడంలో ఎలాంటి సందేహం లేదు.

భౌతిక శరీరాన్నిగూర్చి ఆలోచించండి. దేవుడు మన అవయవాలన్నీ ఒకదానికొకటి అతకబడి, ఒకే శరీరంగా పనిచేయాలని ఉద్దేశించాడు. నీ చేయి ఈ రోజు నీ శరీరంతో కలిసివుండి, రేపు గాల్లో ఎగురుకుంటూ వేరొకరి శరీరానికి సంబంధించిందిగా కాదు. ఈ రోజు మీ గుండె మీ శరీరంలో రక్తం సరఫరా చేసి, రేపు మరొకరి శరీరంలో పనిచేయడానికి వెళ్ళదు. ఒకవేళ దేవుడు మన శరీరంలోని అవయవాలను వేటికవి పనిచేసేవిగా విడదీసినట్లయితే, మనకు గుండెలు, ఊపిరితిత్తులు, చేతులు, కళ్ళు గాల్లో ఎగురుకుంటూ కనిపించేవి. అప్పుడప్పుడూ ఒక పనిచేయడానికి అవి కలుసుకుని, తర్వాత మరలా విడిపోయేవి. వినడానికే ఇది చాలా వ్యంగ్యంగా ఉంది. అందుకే మన శరీరాలు అలా పనిచేసే విధానంలో చేయని దేవునికి స్తోత్రములు. వైద్యశాస్త్రం కొన్ని అవయవాలను మార్పిడి చేసే విషయాన్ని సాధ్యపరచినా, సాధారణమైన నియమం ఏమిటంటే, మీ శరీరంలోని ప్రతి భాగం, మీ శరీరానికి “సమర్పణ” చేసుకుని, మీ మిగిలిన శరీరభాగాలతో కలసివుండి సరిగ్గా పనిచేస్తుంది. మీ శరీరం కలిసివున్నంత వరకు అది మరి ఎక్కువగా, సరిగ్గా పనిచేయగలుగుతుంది.

క్రీస్తు సంపూర్ణ శరీరంలో ఒక భాగమైన మన శరీరం, స్థానిక సంఘాన్ని గూర్చి మనకొక “సందేశం” ఇస్తూ వుంది. మనం స్థానిక సంఘాన్నిగూర్చి తలంచినపుడు, ప్రజలు సంఘంనుండి సంఘానికి మారుతూ ఉండడం సాధారణంగా కనిపిస్తుంది. తన ప్రజలు తమ క్రైస్తవ జీవితాలలో ఇలా జీవించాలని దేవుడు ఉద్దేశించడం లేదు. ప్రతి విశ్వాసి, దేవుడు తనను ఏ స్థానిక సంఘంలో ఉండడానికి పిలిచాడని నమ్ముతారో, ఆ సంఘానికి సమర్పణ చేసుకుని స్థిరంగా ఉండాల్సిన అవసరం ఉంది. దేవుడు మనలను ఉంచిన స్థానిక విశ్వాసుల శరీరానికి మనం కట్టుబడి ఉండాల్సిన అవసరం ఉంది. మనం ఆ స్థానిక సంఘానికి ఎప్పుడు నమ్మకస్తులుగా ఉంటామో, అప్పుడే ఆ శరీరంలో భాగంగా ఉన్న పూర్తి ఆశీర్వాదాలు అనుభవిస్తాము. అటూ ఇటూ గంతులు వేసేవారు ఎక్కువ పొందుకోరు, వారివల్ల ఏ పనులూ జరుగవు కూడా!

మనం సమర్పణ చేసుకున్నపుడు మాత్రమే, దీర్ఘకాల లాభాలు, దీవెనలు నిర్వచించగలుగుతాం. మనలో అనేకులకు కేవలం “ఆదివారం ఉదయపు మనోరంజన కార్యక్రమం” మాత్రమే కావాలి, అందుకనే మనం ఈ సంఘంనుండి ఆ సంఘానికి మారుతూ ఉంటాం. కాపరి మనం వినాలనుకున్న ప్రసంగం చేయాలని మనం కోరతాం. కాని కాపరి ప్రభువు వాక్యాన్ని తరచూ ‘మనం వినాలనుకున్నదానికన్నా భిన్నమైనది’ చెబితే, మన సమర్పణ కిటికీ దూకి పారిపోతుంది, మనం గుమ్మంలోనుండి బయటకు వచ్చేస్తాం! మనకు

దీర్ఘకాలిక లాభాలు, దీవెనలు కావాలనుకుంటే, మనం ఒక స్థానిక సంఘానికి కట్టుబడి వుండి, అక్కడే పనిచేసి, సేవచేయాలి.

## ప్రతిఫలాలు

**హెబ్రీ 11:6**
**విశ్వాసము లేకుండ దేవునికి ఇష్టుడై యుండుట అసాధ్యము. దేవుని యొద్దకు వచ్చువాడు ఆయన యున్నాడనియు, తన్ను వెదకువానికి ఫలము దయచేయువాడనియు నమ్మవలెను గదా.**

మనమాయనను శ్రద్ధగా వెదకాలి. దేవుని వెదకడానికి ఒక సమర్పణ ఉంది. దేవుని వెదకడానికి మనం సమర్పణ చేసుకున్నామా లేక మనకు ఖాళీ ఉన్నపుడు మాత్రమే దేవుని వెదకుతున్నామా? ప్రార్థనకు, దేవుని వాక్య పఠనానికి సమర్పణ చేసుకుని, మనం సమయాన్ని కేటాయిస్తున్నామా, లేక సమయం కుదిరితేసే దేవుని వెదకుతున్నామా? తనను శ్రద్ధతో వెదకేవారికే దేవుడు ప్రతిఫలమిస్తానన్నాడు గాని, సమయం అనుకూలంగా ఉంటే ఆయనను వెదకేవారికి కాదు. సమర్పణ చేసుకున్న వ్యక్తి తన జీవితంలో దేవుని ప్రతిఫలాలను అనుభవిస్తాడు.

## ప్రగతి/అభివృద్ధి

**1 తిమోతి 4:15**
**నీ అభివృద్ధి అందరికి తేటగా కనబడు నిమిత్తము వీటిని మనస్కరించుము, వీటియందే సాధకము చేసికొనుము.**

ఏ వ్యక్తి సమర్పణ చేసుకుంటాడో, అతడే పురోగతి సాధిస్తాడు. తిమోతి అనే ఒక యువకునికి దేవుని సేవకుడుగా ఎలా ఉండాలో పౌలు సలహా ఇస్తున్నాడు. అన్యమనస్కంగా గాని లేక సౌకర్యంగా ఉన్నప్పుడు మాత్రమే ఈ సూచనలు పాటించాలని అతడు చెప్పడంలేదు గాని తాను నేర్చుకున్న సంగతులకు తనను తాను పూర్తిగా సమర్పించుకోవాలని పౌలు చెబుతున్నాడు. అతడలా చేస్తే, అతని ప్రగతి, పరిపక్వత, ఎదుగుదల, పురోగతి అందరికీ స్పష్టంగా కనిపిస్తుంది.

ఈ సూత్రాన్ని మన జీవితాలకు కూడా అన్వయించుకోవచ్చు. దేవుని సేవకుడుగా ఉండడానికి, పంట కోత కోసం, ఇతర విశ్వాసులకు మాదిరిగా ఉండడానికి, సంఘాన్ని నడిపించే బాధ్యత విషయంలో మనం సమర్పణ కలిగి వుండాలి. మనమలా సమర్పణ కలిగివుంటే, మన ఎదుగుదల స్పష్టంగా కనిపిస్తుంది. సమర్పణ చేసుకున్నవాడే అభివృద్ధి చెందుతాడు. అన్యమనస్కంగా పనులు చేసేవాడు ఉన్నచోటనే నిలిచిపోతాడు. మన ముందున్న పనికోసం, మన ప్రాణాత్మ శరీరాలను సంపూర్ణంగా సమర్పించు కున్నపుడు మాత్రమే మనం అభివృద్ధి సాధించగలుగుతాం, ప్రజలు దాన్ని చూస్తారు.

# 3. నీవు సమర్పణ చేసుకున్నావా?

ఎవరైనా మన సమర్పణను ప్రశ్నిస్తే, బహుశా మనం సమర్పణాపూర్వకంగా ఉన్నామని తడబడకుండా జవాబు చెబుతాము. మన సమర్పణ ఏ స్థాయిలో ఉన్నది అని చెప్పడానికి, ఈ ప్రశ్నలు మరింత సహాయకరంగా ఉంటాయని భావించవచ్చు:

- మనం సమర్పణతో జీవిస్తున్నామా? లేక సౌకర్యాలను అనుసరించి జీవిస్తున్నామా?
- సరైన దాన్ని చేయడానికి మనం సమర్పించుకున్నామా? మనం నీతికి, ఎల్లప్పుడూ, ఎక్కడైనా, ప్రతి పరిస్థితిలోనూ సరైనది చేయడానికి సమర్పించుకున్నామా లేక మనం సౌకర్యాలను బట్టి మనం రాజీపడి మన విలువలు మార్చుకుంటున్నామా?
- ప్రభువైన యేసు క్రీస్తుకు, మన స్థానిక సంఘానికి, క్రీస్తు శరీరానికి మనం సమర్పణ చేసుకుని, కట్టుబడి వున్నామా?
- నీ భార్య/భర్తకు, వివాహానికి, కుటుంబానికి కట్టుబడి వున్నావా? జీవితంలోని "ఎత్తు పల్లాలలో" మన జీవిత భాగస్వామిని మనం ప్రేమిస్తున్నామా?
- మనం చేసిన వాగ్దానాలకు కట్టుబడి ఉంటున్నామా?
- మనం పనిచేసే చోటుకు, మన యజమానికి, సహపనివారికి, స్నేహితులకు మనం సమర్పణ కలిగి వున్నామా?
- దేవునితో సమయం గడపడానికి మనం సమర్పణ చేసుకున్నామా?

ప్రభువైన యేసు క్రీస్తు పట్ల మనం సమర్పణ ఎంత గాఢమైనది? "మీరు నా నామము నిమిత్తము అందరిచేత ద్వేషింపబడుదురు, అంతము వరకును సహించినవాడు రక్షింపబడును" అన్నాడు ప్రభువైన యేసు (మత్తయి 10:22). సులువుగా ఉన్నపుడు, సౌకర్యంగా ఉన్నపుడు మాత్రమే మనం యేసు క్రీస్తుకు మన సమర్పణ చూపుతున్నామా లేక ప్రజలు మనలను ద్వేషించినపుడు సహితం, చివరివరకూ ఆయనను వెంబడించడానికి మనం సమర్పణ కలిగి వున్నామా? యేసు క్రీస్తుకోసం మన సమర్పణలోని బిగువు ఎంత?

మన స్థానిక సంఘానికి మనం సమర్పణ ఏమిటి? మంచి సంగీతం, చక్కని ప్రసంగాలు ఉన్నపుడు, అంతా నిమ్మళంగా, సౌకర్యంగా ఉన్నపుడు మాత్రమే మన స్థానిక సంఘానికి కట్టుబడి వున్నామా? లేక సంఘంలో తుఫాను పరిస్థితులు ఉన్నప్పుడు కూడా సమర్పణతో ఉన్నామా? మనం ఇంకా అక్కడే ఉన్నామా లేక వేరొక సంఘాన్ని వెతుక్కుంటున్నామా?

ఆల్ పీపుల్స్ చర్చిలో, మేము బయటకు వెళ్ళి యేసు క్రీస్తు సువార్తను ప్రకటించడానికి సమర్పణ చేసుకొని వున్నాం. మనం బయటకు వెళ్ళి యేసును గూర్చి ప్రకటించినపుడు, మనం అందరి దృష్టినీ ఆకర్షిస్తామనేది తప్పదు. మనం హింసను కూడా ఎదుర్కొనవలసి రావచ్చు. స్థానిక సంఘం హింసింపబడుతున్నపుడు, మనం దానితో ఉంటామా లేక వేరొకచోటికి వెళ్ళిపోతామా? "ప్రభువా, ఈ శరీరంలో నేను భాగమని నమ్ముతున్నాను, కాబట్టి ఈ శరీరానికి శ్రమ కలిగితే, నేను సమర్పణతో నిలిచి వుండి నా ఎదురుగా ఏమి వచ్చినా ఎదుర్కొంటాను" అని అంటావా? ఎలాంటి హింస లేకుండా, ఎల్లప్పుడూ చక్కగా, సులువుగా ఉండే స్థానిక సంఘం కోసం నీవు చూస్తున్నట్లయితే, అప్పుడు ఆల్ పీపుల్స్ చర్చి నీకు సరిపడదు. కాని నిస్సిగ్గుగా యేసును ప్రకటించే సంఘం కోసం నీవు చూస్తున్నట్లయితే, అలా ప్రకటించినపుడు హింసింపబడినప్పటికీ కొనసాగాలనుకుంటే, యేసు క్రీస్తు నామం కోసం శ్రమను అనుభవించాలనే సంఘం కోసం నీవు చూస్తున్నట్లయితే, నీకు ఆల్ పీపుల్స్ చర్చిలోనికి స్వాగతం!

వెళ్ళి, సువార్త ప్రకటించమని, ప్రజలను చీకటిలోనుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి తీసుకు రమ్మని దేవుడు మనకు ఆజ్ఞాపించాడు. మనమలా చేయడానికి బయలువెళ్ళినపుడు, అపవాది నిశ్శబ్దంగా కూర్చోడు. అయితే స్థానిక సంఘంలో భాగంగా, మనం శ్రమను సహించడానికి సిద్ధపడి, బలమైనవారుగా తయారవ్వాలి. అది మన సమర్పణ కావాలి. క్రీస్తు శరీరంగా దేవుడు మనకిచ్చిన దర్శనానికి మనం కట్టుబడి, సమర్పణతో ఉండాలి.

స్థానిక సంఘంలోని ఇతర సభ్యుల పట్ల మనం సమర్పణ కలిగియున్నామా? మనం ఒకరికోసం ఒకరం శ్రద్ధ చూపుతున్నామా? మనం ఒకరినొకరం ప్రేమిస్తున్నామా?

మన పట్టణంలోని క్రీస్తు శరీరమైన సంఘానికి మనం సమర్పణ కలిగియున్నామా? మన పట్టణంలోని సంఘాలకు, దేవుడు లేవనెత్తిన కాపరులు/సేవకులపట్ల మనం సమర్పణ కలిగివుంటే, వారిగురించి చెడు చెప్పడానికి సంకోచిస్తాము/త్వరపడము. మనమెల్లప్పుడూ వారి మేలును, క్షేమాన్ని కోరుతాము. కొందరు పడినప్పటికీ, తొట్రిల్లినప్పటికీ, తప్పులు చేసినప్పటికీ, వారికోసం మనం ప్రార్థిస్తామే గాని, వారిని కూలద్రోయము.

మన జీవితంలో దేవుడిచ్చిన కలలు, దర్శనాలు, పిలుపు విషయమై మనం సమర్పణతో ఉన్నామా? "కాగా నా ప్రియ సహోదరులారా, మీ ప్రయాసము ప్రభువునందు వ్యర్థము కాదని యెరిగి, స్థిరులును, కదలని వారును, ప్రభువు కార్యాభివృద్ధి యందు ఎప్పటికిని ఆసక్తులునై యుండుడి" అని బైబిల్ మనకు చెబుతుంది (1కొరింథీ 15:58). దేవుని పనికి ఎల్లప్పుడూ పూర్తిగా సమర్పణ చేసుకోండి, ఎందుకంటే ప్రభువు కోసం చేసిన ఏ పనీ వ్యర్థంగా పోదు.

**సమర్పణలోని శక్తి**

**ప్రకటన 3:15-16**
**15 -నీ క్రియలను నేనెరుగుదును, నీవు చల్లగా నైనను వెచ్చగా నైనను లేవు, నీవు చల్లగా నైనను వెచ్చగా నైనను ఉండిన మేలు.**
**16 నీవు వెచ్చగా నైనను చల్లగా నైనను ఉండక, నులివెచ్చనగా ఉన్నావు గనుక నేను నిన్ను నా నోటనుండి ఉమ్మివేయ నుద్దేశించుచున్నాను.**

మనకు మండుతున్న సమర్పణ కావాలి. ఏవో “కొన్ని పనులు” జరుగుతూ ఉండడం సరిపోదు. యేసుపట్ల మన సమర్పణ నులివెచ్చగా ఉంటే, మనం చేసే శ్రేష్టమైన కార్యక్రమాలు వ్యర్థం. అవి ప్రభువైన యేసు క్రీస్తు కోసమైన మండే సమర్పణలో నుండి పుట్టినవి కాకపోతే, అవన్నీ కొరగానివి. మనం వేడిగా గాని లేక చల్లగా గాని ఉండడానికి నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

అంత్యదినములలో అనేకుల ప్రేమ చల్లారును అని ప్రభువైన యేసు మనలను హెచ్చరించాడు. “అక్రమము విస్తరించుట చేత అనేకుల ప్రేమ చల్లారును. అంతము వరకు సహించిన వాడెవడో వాడే రక్షింపబడును” (మత్తయి 24:12-13). యేసు క్రీస్తుకు నీవు చేసుకున్న సమర్పణయే నిన్ను చివరి వరకూ నిలిచేటట్లు చేస్తుంది.

సమర్పణ చేసుకోవడానికి సమయం ఇప్పుడే! ఇదే!

# ఆల్ పీపుల్స్ చర్చ్‌తో భాగస్వాములు కండి

ఆల్ పీపుల్స్ చర్చ్ ఒక స్థానిక సంఘంగా తన పరిధిని మించి ఇండియా అంతటా, ముఖ్యంగా ఉత్తర ఇండియా వరకు తన పరిచర్యను జరిగిస్తున్నది. మా ప్రత్యేక దృష్టి (ఎ) నాయకులను బలోపేతం చేయడం, (బి) సంఘాల్లోని యువతను పరిచర్యకు సిద్ధపరచడం, (సి) క్రీస్తు శరీరమైన సంఘాన్ని వృద్ధిపరచడం. యౌవనస్తుల కోసం అనేక శిక్షణా సెమినార్లు, క్రైస్తవ నాయకుల కాన్ఫరెన్సులు సంవత్సరం అంతటా జరిగిస్తుంటాము. అవే కాక, విశ్వాసులను వాక్యంలో, ఆత్మలో బలోపేతం చేయాలనే లక్ష్యంతో వేల సంఖ్యలో మా ప్రచురణలు ఇంగ్లీషులో, ఇతర భారతీయ ప్రాంతీయ భాషల్లో ఉచితంగా పంపిణీ చేస్తున్నాము.

ఒకేసారి లేక ప్రతి నెలా క్రమంగా కొంత కానుక పంపించడం ద్వారా మాతో ఆర్థికంగా భాగస్వాములు కావలసిందిగా మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాము. మన దేశంలో జరుగుతున్న ఈ గొప్ప పరిచర్యకు సహాయంగా మీరు పంపే కానుక ఎంత అయినా కృతజ్ఞతతో స్వీకరించ బడుతుంది.

మీరు మీ కానుకని చెక్కు ద్వారా లేక బ్యాంక్ డ్రాఫ్ట్ ద్వారా, “ఆల్ పీపుల్స్ చర్చ్, బెంగళూరు” పేరున మా ఆఫీసు అడ్రసుకు పంపించవచ్చు. లేక నేరుగా బ్యాంక్ ట్రాన్స్‌ఫర్ ద్వారా మా బ్యాంక్ ఎక్కౌంట్‌లో జమ చేయవచ్చు.

గమనిక: ఇండియాలోని బ్యాంక్ ఎక్కౌంట్‌ల ద్వారా పంపే కానుకలను మాత్రమే ఆల్ పీపుల్స్ చర్చ్ స్వీకరించగలదు. మీరు మీ కానుక పంపేటప్పుడు మీకిష్టమైతే ఎపిసి పరిచర్యలో ఏ విభాగంలో దానిని వాడాలని మీరు కోరుతున్నారో దానిని మాకు తెలియజేయవచ్చు. ఇతర వివరాల కోసం దయచేసి మా వెబ్‌సైట్ **apcwo.org/give** లో చూడవచ్చు.

మీకు వీలైనప్పుడల్లా మాకోసం, మా పరిచర్య కోసం ప్రార్థించడం మరచిపోవద్దు.
మీకు మా కృతజ్ఞతలు, దేవుడు మిమ్మల్ని దీవించును గాక !

# FREE PUBLICATIONS

A Church in Revival*
A Real Place Called Heaven
A Time for Every Purpose
Ancient Landmarks*
Baptism in the Holy Spirit
Being Spiritually Minded and Earthly Wise
Biblical Attitude Towards Work
Breaking Personal and Generational Bondages
Change*
Code of Honor
Divine Favor*
Divine Order in the Citywide Church
Don’t Compromise Your Calling*
Don’t Lose Hope
Equipping the Saints
Foundations (Track 1)
Fulfilling God’s Purpose for Your Life
Gifts of the Holy Spirit
Giving Birth to the Purposes of God*
God Is a Good God
God’s Word—The Miracle Seed
How to Help Your Pastor
Integrity
Kingdom Builders
Laying the Axe to the Root
Living Life Without Strife*
Marriage and Family
Ministering Healing and Deliverance
Offenses—Don’t Take Them
Open Heavens*
Our Redemption
Receiving God’s Guidance
Revivals, Visitations and Moves of God
Shhh! No Gossip!
Speak Your Faith *
The Conquest of the Mind
The Father’s Love
The House of God
The Kingdom of God
The Mighty Name of Jesus *
The Night Seasons of Life
The Power of Commitment*
The Presence of God
The Redemptive Heart of God
The Refiner’s Fire
The Spirit of Wisdom, Revelation and Power*
The Wonderful Benefits of speaking in Tongues
Timeless Principles for the Workplace
Understanding the Prophetic
Water Baptism
We Are Different*
Who We Are in Christ
Women in the Workplace
Work Its Original Design

PDF versions of all the above books are available for free download from our church website at **apcwo.org/books**. Many of these books are also available in other languages. To request your free copy of these books, please send an email to **bookrequest@apcwo.org**
*Available only as PDF

Also visit our church website for free Audio and Video sermons, Sermon notes (**apcwo.org/sermons**), and many other resources you can use.

# ఆల్ పీపుల్స్ చర్చ్ గురించి

ఆల్ పీపుల్స్ చర్చ్ (ఎపిసి)లో బెంగళూరు నగరంలో మేము ఉప్పుగా, వెలుగుగా ఉంటూ, ఇండియా దేశానికీ, ఇతర ప్రపంచ దేశాలకూ ఒక స్వరంగా పనిచేయాలని మా దర్శనం.

ఎపిసి లో సంపూర్ణమైన, రాజీపడని దేవుని వాక్యాన్ని పరిశుద్ధాత్మ అభిషేకం, నడిపింపు ద్వారా అందించాలన్నది మా దృఢమైన తీర్మానం. మధురమైన సంగీతం, సృజనాత్మకమైన బోధన, అత్యంత నైపుణ్యంతో కూడిన వాదనలు, సమకాలీన పరిచర్య విధానాలు, అత్యాధునిక సాంకేతిక నైపుణ్యం, ఇవేవీ దైవాభిషేకంతో, పరిశుద్ధాత్మ సూచనలతో, ఆశ్చర్యకార్యాలతో, సూచకక్రియలతో, పరిశుద్ధాత్మ వరాల కుమ్మరింపుతో (1కొరింథీ 2:4-5, హెబ్రీ 2:3-4) కూడిన వాక్య ప్రకటనకు ప్రత్యామ్నాయాలు కాసేరవని మేము నమ్ముతున్నాము. మా ప్రధానాంశం యేసు ! మా వస్తువు దేవుని వాక్యం ! మా విధానం పరిశుద్ధాత్మ శక్తి ! మా భారం ప్రజలు ! మా గమ్యం క్రీస్తులోకి పరిపక్వత !

మా ప్రధాన కార్యాలయం బెంగళూరులో ఉంది. ఇండియాలోని ఇతర ప్రాంతాల్లో మా కార్యాలయాలు ఉన్నాయి. ఆల్ పీపుల్స్ చర్చ్బ్రాంచిలు ఎక్కడెక్కడ ఉన్నాయి అనే సమాచారం కోసం మా వెబ్సైట్ **www.apcwo.org/locations.** చూడండి, లేక contact@apcwo.org. కి ఒక ఇమెయిల్ పంపండి.

# నిన్ను ప్రేమిస్తున్న దేవుడు నీకు తెలుసా?

సుమారు 2000 సంవత్సరాలకు ముందు, దేవుడు ఈ లోకంలోకి ఒక మనిషిగా వచ్చాడు. ఆయన పేరు యేసు. ఆయన పరిపూర్ణంగా పాపరహిత జీవితాన్ని జీవించాడు. యేసు శరీరధారియైన దేవుడు కాబట్టి, ఆయన చెప్పినవన్నీ, చేసినవన్నీ మనకు దేవుణ్ణి బయలుపరిచాయి. ఆయన మాట్లాడిన మాటలు సాక్షాత్తు దేవునివే. ఆయన చేసిన పనులన్నీ దేవుని కార్యాలే. యేసు భూమిమీద అనేక అద్భుతాలు చేశాడు. ఆయన రోగులను, శ్రమలో ఉన్నవారిని బాగుచేశాడు. ఆయన గుడ్డివారి కన్నులు తెరిచాడు, చెవిటివారికి వినికిడినిచ్చాడు, కుంటివారిని నడిపించాడు, ప్రతి విధమైన వ్యాధిని, రోగాన్ని స్వస్థపరచాడు. కొద్ది రొట్టెలను అత్యధికంగా చేసి ఆకలితో ఉన్నవారిని అద్భుతంగా పోషించాడు, తుపానులను అణచాడు, ఇంకా అనేక అద్భుతకార్యాలు చేశాడు.

**ఈ కార్యాలన్నీ దేవుడు మంచి దేవుడనీ, ప్రజలు బాగుండాలని, సంపూర్ణులుగా, ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని కోరేవాడనీ బయల్పరుస్తున్నాయి. దేవుడు ప్రజల అవసరాలు తీర్చాలని కోరుతున్నాడు.**

కాబట్టి దేవుడు మానవునిగా మారి మన లోకంలోకి రావాలని ఎందుకు నిర్ణయించుకుంటాడు? యేసు ఎందుకు వచ్చాడు?

మనందరమూ పాపం చేసి, మనల్ని సృజించిన దేవుని యెదుట అంగీకృతం కాని పనులు చేశాము. పాపానికి పర్యవసానాలుంటాయి. పాపం దేవునికి మనకు మధ్య దాటలేని గొప్ప గోడలాగా ఉంది. పాపం దేవుని నుండి మనలను వేరుచేస్తుంది. మనలను సృష్టించిన వానిని ఎరుగకుండా, ఆయనతో అర్థవంతమైన అనుబంధంలో ఉండకుండా అడ్డుకుంటుంది పాపం. కాబట్టి మనలో అనేకులు ఈ ఖాళీని అనేకమైన వాటితో నింపుకోవడానికి ప్రయత్నిస్తుంటాం.

మన పాపానికి మరొక ఫలితం, దేవుని నుండి శాశ్వతంగా వేరుకావడం. దేవుని న్యాయస్థానంలో పాపానికి శిక్ష మరణం. మరణం అంటే దేవునితో నిత్యమూ వేరై నరకానికి వెళ్ళడం.

కాని శుభవార్త ఏమిటంటే, మనం పాపం నుండి విడిపించబడి దేవుని దగ్గరకు వెళ్ళగలం. “పాపము వలన వచ్చు జీతము మరణము, అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తు యేసు నందు నిత్యజీవము” అని బైబిల్ చెబుతుంది (రోమా 6:23). తాను సిలువ మీద మరణించినప్పుడు, సర్వలోక పాపముల కోసం యేసు వెల చెల్లించాడు. మూడురోజుల తర్వాత ఆయన తిరిగి లేచినప్పుడు, తనను తాను సజీవునిగా అనేకులకు కనపరచుకొని, తిరిగి పరలోకానికి వెళ్ళాడు.

దేవుడు ప్రేమ, దయగల దేవుడు. ఏ ఒక్కరూ నరకంలో నశించిపోవడానికి ఆయన ఇష్టపడడు. అందుకే ఆయన వచ్చాడు. మానవ జాతికంతటికీ పాపం నుండి, దాని నిత్యశిక్ష నుండి విడుదల కోసం మార్గాన్ని ఏర్పరచడానికి. ఆయన పాపులను రక్షించడానికి వచ్చాడు- నీవంటి, నావంటి వారిని పాపము నుండి, నిత్యమరణం నుండి విడిపించడానికి.

ఈ ఉచితమైన పాప క్షమాపణ పొందడానికి, మనం ఒక్క పనిచేస్తే చాలని బైబిల్ చెబుతుంది- ప్రభువైన యేసు క్రీస్తు సిలువపై చేసిన కార్యాన్ని స్వీకరించి, పూర్ణహృదయంతో ఆయనయందు విశ్వాసముంచడం.

**''ఆయన యందు విశ్వాసముంచు వాడెవడో వాడు ఆయన నామము మూలముగా పాపక్షమాపణ పొందును'' (అపొ.కా. 10:43).**

**''యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించిన యెడల, నీవు రక్షింపబడుదువు'' (రోమా 10:9).**

నీవు కూడా ప్రభువైన యేసు క్రీస్తునందు విశ్వాసముంచితే, నీ పాపములకు క్షమాపణ, శుద్ధి పొందవచ్చు.

ప్రభువైన యేసు క్రీస్తులో, ఆయన నీ కోసం సిలువపై చేసిన కార్యంలో విశ్వాసముంచడానికి నిర్ణయం తీసుకోవడానికి సహాయపడే చిన్న ప్రార్థన కింద ఉంది. యేసు నీ కోసం చేసినదాన్ని నీవు స్వీకరించినట్లు ఒప్పుకోవడానికి, నీ పాపక్షమాపణ, పాపశుద్ధి పొందడానికి ఈ ప్రార్థన సహాయ పడుతుంది. ఈ ప్రార్థన కేవలం సూచనాత్మకం మాత్రమే. నీ సొంత మాటలలో కూడా నీవు ప్రార్థించవచ్చు.

*ప్రియమైన యేసు ప్రభువా, నీవు సిలువపై నాకోసం చేసిన కార్యాన్ని ఈ రోజు నేను అర్థం చేసుకున్నాను. నీవు నాకోసం మరణించావు, నీ ప్రశస్తమైన రక్తాన్ని నాకోసం చిందించి, నేను క్షమాపణ పొందేలా నా పాపాలకు పరిహారం చెల్లించావు. నీలో విశ్వాసముంచేవారు వారి పాపాలకు క్షమాపణ పొందుతారని బైబిల్ చెబుతుంది.*

*నేడు నీలో విశ్వాసముంచడానికి, నీవు సిలువపై నా పాపాల కోసం మరణించి, తిరిగి లేచావని నమ్మి నిన్ను స్వీకరించడానికి నేను నిర్ణయించుకుంటున్నాను. నా సత్క్రియల వల్ల నన్ను నేను రక్షించు కోలేను, మరొక మానవుడెవడూ నన్ను రక్షించలేడని నేనెరుగుదును. నా పాపాలకు క్షమాపణ నాకై నేను సంపాదించుకోలేను.*

*ఈ రోజు నీవు నా కోసం మరణించావనీ, నా పాపాలకు పరిహారం చెల్లించావనీ, మరణం గెలిచి తిరిగి లేచావనీ, నా హృదయంలో నమ్మి, నానోటితో ఒప్పుకుంటున్నాను, నీపై విశ్వాసంతో నా పాపాలకు క్షమాపణను, పాపశుద్ధిని స్వీకరిస్తున్నాను.*

*యేసూ, నీకు స్తోత్రాలు ! నిన్ను ప్రేమించడానికి, నిన్ను మరింతగా ఎరగడానికి, నీకు నమ్మకస్తునిగా జీవించడానికి నాకు సహాయం చేయి, ఆమేన్.*

## DOWNLOAD THE FREE APP!

*Search for*

"All Peoples Church Bangalore"
in the App or Google play stores.

Available on the App Store

ANDROID APP ON Google play




*A daily 5-minute video devotional.*
*A daily Bible reading and prayer guide.*
*5-minute Sermon summary.*
*Toolkit with Scriptures on various topics to build faith and information to share the Gospel.*
*Resources with sermons, sermon notes, TV programs, books, music and more.*

*IF YOU LOVE IT, TELL OTHERS ABOUT IT!*

# ఆల్ పీపుల్స్ చర్చ్

# బైబిల్ కాలేజీ & మినిస్ట్రీ ట్రెయినింగ్ సెంటర్

బైబిల్ కాలేజీ & మినిస్ట్రీ ట్రెయినింగ్ సెంటర్ (ఎపిసిబిసి), బెంగళూరు, ఇండియా ఆత్మనింపుదల, ఆత్మాభిషేకంతో కూడిన ఆచరణాత్మక శిక్షణను అందిస్తూ, విద్యార్థులను పరిశుద్ధాత్మ యొక్క అసామాన్యమైన శక్తితో, స్వచ్ఛమైన సిద్ధాంత ప్రాతిపదికతో, మేధోపరంగా ఉత్తేజితమైన దేవుని వాక్య పఠనంలో శిక్షణ నిస్తుంది. దైవ స్వభావనిర్మాణం, లోతైన దేవుని వాక్య బోధన, శక్తివంతమైన సూచనలు, ఆశ్చర్య కార్యాలు, సూచకక్రియలు - ఇవన్నీ ప్రభువుతో మనం కలిగి ఉండే సన్నిహిత సంబంధంలో నుండి ప్రవహిస్తాయని మేము నమ్ముతాము.

ఎపిసి బైబిల్ కాలేజీలో స్వచ్ఛమైన బోధన మాత్రమే కాక ఆచరణాత్మకమైన దేవుని ప్రేమను, పరిశుద్ధాత్మ అభిషేకం, ఆయన సన్నిధిని, దేవుని సహజాతీత కార్యాలను గురించి నొక్కి చెప్పబడతాయి. అనేకమంది యువతీ యువకులు ఇక్కడ శిక్షణ పొంది, తమ జీవితాలలో దేవుని పిలుపును సంపూర్తి చేయడానికి బయటికి పంపబడ్డారు.

**మేము అందించే కోర్సులు**

**సర్టిఫికెట్ ఇన్ థియాలజీ & క్రిస్టియన్ మినిస్ట్రీ (సి.టిహెచ్.) లో ఒక సంవత్సరం కోర్సు**
**డిప్లొమా ఇన్ థియాలజీ & క్రిస్టియన్ మినిస్ట్రీ (డి.టిహెచ్) లో రెండు సంవత్సరాల కోర్సు**
**బేచిలర్ ఇన్ థియాలజీ & క్రిస్టియన్ మినిస్ట్రీ (బి.టిహెచ్) లో మూడు సంవత్సరాల కోర్సు**

వారం అంతా సోమవారం నుండి శుక్రవారం వరకు ఉ. 9.00 నుండి మ. 1.00 వరకు క్లాసులు జరుగుతాయి. స్థానికంగా ఉండేవారు, వివిధ వృత్తుల్లో పనిచేస్తున్నవారు, గృహిణులు ఈ క్లాసులకు హాజరై ఆ తరవాత మ. 1.00 నుండి తమ పనులకు వెళ్లవచ్చు. ఇక్కడే నివాసం ఉండాలని కోరే యువతీ యువకులకు ప్రత్యేకమైన హాస్టల్ వసతి సౌకర్యం ఉంది. వారం దినాల్లో మధ్యాహ్నం 2 గం. నుండి 5 గం. వరకు విద్యార్థులు ఫీల్డ్ వర్క్‌లో, ప్రత్యేకమైన సెమినార్లు, ప్రార్థన, ఆరాధన సమయాల్లో పాల్గొనేలా కార్యక్రమం ఉంటుంది. బయటి నుండి వచ్చే విద్యార్థులకు మధ్యాహ్నం క్లాసులు ఐచ్ఛికం. వారాంతంలో ప్రతి విద్యార్థి ఆయా స్థానిక సంఘాల్లో పరిచర్య చేయడానికి ప్రోత్సాహం అందిస్తాం.

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయడానికీ, కాలేజీ, కార్యక్రమాలు, ప్రవేశం విధి విధానాలు, బోధనా రుసుము మొదలైన వాటిని తెలుసుకోడానికీ, దరఖాస్తు ఫారం డౌన్‌లోడ్ చేసుకోడానికి మా వెబ్‌సైట్ **apcbiblecollege.org/** ని దర్శించండి.

ఎపిసి-బిసి నేషన్స్ అసోసియేషన్
ఫర్ థియలాజికల్ ఎక్రిడిటేషన్ (నాటా)
ద్వారా గుర్తింపు పొందినది

ఈనాటి ప్రపంచంలో సమర్పణ అనే సుగుణాన్ని చాలా అరుదుగా చూడ గలుగుతున్నాం. ఎక్కువమంది ప్రజలు తమకేది అనుకూలమో దానినే చేయాలని చూస్తున్నారు కాబట్టి సమర్పణా భావంతో పని చేసే వ్యక్తుల్ని కనుగొనడం చాల కష్టంగా మారింది. సమర్పణ అనేది ఒక క్రమశిక్షణ. మనకై మనం చేసుకొనే ఒక ఎంపిక.

ఒక పనికి సమర్పించుకోవడం గురించి బైబిల్ బోధిస్తున్నది. మత్తయి 6:24 లో యేసు "ఎవడును ఇద్ధరు యజమానులకు దాసుడుగా నుండనేరడు. అతడు ఒకని ద్వేషించి యొకని ప్రేమించును. లేదా యొకని పక్షముగా నుండి యొకని త్రుణీకరించును. మీరు దేవునికిని సిరికిని దాసులుగా నుండనేరరు" అని చెప్పాడు. అంటే అది మన అంతరంగ నైజం అని చెప్పాడు. మానవుడు ఒకదాని కొకటి వ్యతిరేకంగా ఉండే రెండు రకాల సమర్పణను కలిగి ఉండలేడు. ఈ పుస్తకం సమర్పణ అంటే ఏమిటో వివరించి మీరు చేసే ప్రతి పనినీ సమర్పణా భావంతో చేయడానికి మిమ్మల్ని పురికొల్పుతుంది. ఆ విధంగా సమర్పించుకోడానికి తగిన సమయం ఇప్పుడే!

ఆశిష్ రాయిచూర్

All Peoples Church & World Outreach
# 319, 2nd Floor, 7th Main, HRBR Layout,
2nd Block, Kalyan Nagar, Bangalore 560 043
Karnataka, INDIA

Phone: +91-80-25452617
Email: contact@apcwo.org
Website: apcwo.org